క్లుప్తంగా

ఓపెన్ ఇంటర్, టెన్త్ ప్రవేశాలకు 30వరకు గడువు

మోత్కూరు : 2024– 25 విద్యాసంవత్సరానికి పదోతరగతి, ఇంటర్ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకునేందుకు ఈ నెల 30 వరకు గడువుందని మోత్కూరు జిల్లా పరిషత్ ఓపెన్ స్కూల్ కోఆర్డినేటర్ తీపిరెడ్డి గోపాల్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ టెన్త్, ఇంటర్‌లలో ప్రవేశాల కోసం ఈ నెల 30 వరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

ఉపాధ్యాయులకు సన్మానం

ఆత్మకూరు(ఎం): మండలంలోని వివిధ పాఠశాలల నుంచి బదిలీపై వెళ్లిన, నూతనంగా విధుల్లో చేరిన ఉపాధ్యాయులను బుధవారం టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముక్కెర్ల యాదయ్య, ప్రధాన కార్యదర్శి మెతుకు సైదులు, జిల్లా కార్యదర్శులు దొడ్డి స్వామి, కొణతం శ్రీను, జూకంటి కరుణాకర్, దొడ్డి రవి, కట్టా రమేష్, డి. వెంకన్న, అర్రూరు ఎల్లయ్య, సోమయ్య, తొర్ర ఉప్పలయ్య, గడ్డమీది శ్రీను, దర్శనం వెంకన్న, పాము సునిత, అనిత పాల్గొన్నారు.

బీమా చెక్కు అందజేత


చెక్కు అందజేస్తున్న సుమన్‌కుమార్‌రెడ్డి

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని ఇంద్రియాల గ్రామానికి చెందిన చింతల శ్రవన్ ఇటీవల జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. వెక్టివ్ టెక్నాలజీస్ కంపెనీ సీఈఓ కొట్టం సుమన్‌కుమార్‌రెడ్డి, కంపెనీ ప్రతినిధి రాధిక బుధవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించారు. కంపెనీ తరఫున మంజూరైన రూ.10లక్షల ప్రమాద బీమా చెక్కును బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కర్నాటి రవీందర్, గుండు మధు, చింతల శ్రీశైలం, మంత్రి బాలరాజు, గుజ్జ నవీన్‌కుమార్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు అభినందన


క్రీడాకారులను అభినందిస్తున్న కేసరి యూత్ క్లబ్ అధ్యక్షుడు రేగు బాల్‌నర్సయ్య

యాదగిరిగుట్ట రూరల్: సీఎం కప్ క్రీడా పోటీల్లో ఖోఖోలో ప్రథమ బహుమతి సాధించిన యాదగిరిగుట్ట మండలం వంగపల్లి టీమ్‌ను బుధవారం కేసరి యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు రేగు బాల్‌నర్సయ్య అభినందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు నర్సింగరావు, ఎస్కే సయ్యద్, వెంకటేష్, గుండ్లపల్లి ఆదర్శ్, బాబు, క్రీడాకారులు నరేష్, సాయిరాం, మహేష్, విజయ్, సాయి, భాస్కర్, సందీప్, ప్రవీణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శ

రామన్నపేట : మండలంలోని ఇంద్రపాలనగరంలో నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం బుధవారం పర్యటించారు. ఈ సందర్భంగా గుండె శస్త్రచికిత్స చేయించుకున్న మాజీ ఉపసర్పంచ్ గర్దాసు సురేష్‌ను, రోడ్డు ప్రమాదంలో గాయపడిన నల్ల భాస్కర్‌ను, కనకబోయిన మమతలను పరామర్శించి ఆరోగ్య స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యంతో మృతిచెందిన కంబాలపల్లి యాదమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయనవెంట పీఏసీఎస్ చైర్మన్ నంద్యాల భిక్షంరెడ్డి, పూస బాలకిషన్, జినుకల ప్రభాకర్, పెద్దగోని వెంకటేశం, కంబాలపల్లి సత్తయ్య పాల్గొన్నారు.

తాడోజు శ్రీకాంత్‌రాజ్ జన్మదినం


మోత్కూరులో కేక్ కట్ చేస్తున్న ఆరాధ్య ఫౌండేషన్ సభ్యులు

మోత్కూరు: ఆరాధ్య ఫౌండేషన్ వ్యవస్థాపకుడు తాడోజు శ్రీకాంత్‌రాజ్ జన్మదిన వేడుకలను బుధవారం ఆరాధ్య ఫౌండేషన్ మోత్కూరు మండల కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధ్య ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు గనగాని నర్సింహ గౌడ్, మాజీ సర్పంచ్ డాక్టర్ కొత్తపల్లి వెంకటేశ్వర్లు, ఫౌండేషన్ రాష్ట్ర కమిటీ సభ్యులు కల్వల నరేష్, వెలిమినేటి జహంగీర్, సోంబాబు, యాకయ్య, వీరేందర్, సైదులు, బుర్ర శ్రీనివాస్, గోపాల్ దాసు భిక్షం, దేవ స్వామి, గోవర్ధన్, తదితరులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం ఆరాధ్య ఫౌండేషన్ చైర్మన్ తాడోజు శ్రీకాంత్ రాజ్ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ మండల అధ్యక్షుడు బాల్నే రాజు, కొమ్ము లింగస్వామి, తాడోజు లక్ష్మణాచారి, పెగడపెల్లి వీరస్వామి, మారోజు వెంకటచారీ రాజుపేట సోమచారి రెడ్డి మల్ల రమేష్, పవన్, తదితరులు పాల్గొన్నారు.

ఊరూరా క్రిస్మస్ వేడుకలు

జిల్లావ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలను బుధవారం ఘనంగా జరుపుకున్నారు. చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి కేకులు కట్ చేసి పంచిపెట్టారు. పాస్టర్లు ఏసు బోధనలు చదివి వినిపించారు. వేడుకల్లో ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొని క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.

– సాక్షి నెట్‌వర్క్


వలిగొండ : క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే అనిల్‌కుమార్ రెడ్డి


ఆలేరురూరల్ : గుండ్లగూడెం చర్చిలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య


భువనగిరి : మన్నా చర్చిలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


భూదాన్‌పోచంపల్లి : గిల్గాలు చర్చిలో క్రీస్తు బోధనలు చదివి వినిపిస్తున్న పాస్టర్


రామన్నపేటలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు


గుండాలలో ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


బీబీనగర్‌లో కేక్ కట్ చేస్తున్న నాయకులు


చౌటుప్పల్: సాన్‌జాన్ స్కూల్‌లో కొవ్వొత్తులు వెలిగించి ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


అడ్డగూడూరు : వేల్పేవ్ ప్రేయర్ చర్చిలో కేక్ కట్ చేస్తున్న క్రైస్తవులు


ఆత్మకూరు(ఎం) : చర్చిలో కేక్ కట్ చేస్తున్న ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య


రాజాపేట : కాల్వపల్లి చర్చిలో ..


రామన్నపేట : ప్రార్థనలు చేస్తున్న క్రైస్తవులు


యాదగిరిగుట్ట: యాదగిరిపల్లి చర్చిలో..

వైభవంగా సహస్ర కలశాభిషేక పూజలు

భువనగిరి : పట్టణ కేంద్రంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో బుధవారం మండల పూజ మహోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సహస్ర కలశ స్థాపన పూజలను వెంకటేశ్వర శర్మ ఆధ్వర్యంలో కనులపండువగా నిర్వహించారు. ఉత్సవాల్లో భాగంగా చండీ హోమం, పూర్ణాహుతి, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం ఆలయంలో పడిపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ వ్యవస్థాపక చైర్మన్ అయిత రాములు, అధ్యక్షుడు నూనె వెంకటేశ్వర్లు, దిడ్డి సత్యం, చీకటి మల్ల రాములు, పాలకుర్తి వేణుమాదవ్, శ్రీను, చందా మహేందర్‌గుప్తా, రవి,శ్రీధర్, పోలా శ్రీనివాస్, బచ్చు నరేందర్, చంద్రశేఖర్, లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.


భువనగిరి : అయ్యప్ప స్వామికి అభిషేకం చేస్తున్న అయ్యప్ప మాలధారులు

ఇందిరమ్మ ఇళ్ల మంజూరులో ముదిరాజ్‌లకు ప్రాధాన్యం ఇవ్వాలి

రామన్నపేట : ఇందిరమ్మ ఇళ్ల కేటాయింపులో ముదిరాజ్‌లకు ప్రాధాన్యత ఇవ్వాలని రామన్నపేట మత్స్య పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు కందుల హన్మంతు కోరారు. బుధవారం జరిగిన సంఘం సర్వసభ్య సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో కార్యదర్శి పిట్టల మత్స్యగిరి, డైరెక్టర్లు కందుల శ్రీను, రేపాక రాజు, భైరబోయిన వేణు, పెద్దబోయిన మీనమ్మ, బచ్చ అంజమ్మ, భైరబోయిన రమేష్, జినుక రాములు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

అనాథ ఆశ్రమానికి విరాళం

రామన్నపేట : మండలకేంద్రంలోని డాన్‌బాస్కో ఉన్నత పాఠశాల విద్యార్థులు సేకరించి న రూ. 42వేలను బుధవారం ఇబ్రహీంపట్నంలోని అంధుల అనాథ ఆశ్రమ నిర్వాహకులకు పాఠశాల కరస్పాండెంట్ చిట్టిబాబు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మా ట్లాడుతూ విద్యార్థి దశ నుంచే సేవాభా వాన్ని అలవర్చుకోవాలన్నారు. ప్రిన్సిపాల్ పీఎస్ జనార్దన్‌రావు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

చదువులో రాణించాలి

ఆలేరురూరల్ : విద్యార్థులు చదువులో రాణించి ఉన్నతస్థాయికి ఎదగాలని ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు. పట్టణ కేంద్రంలోని విజన్ వివేకానంద పాఠశాలలో ఏర్పాటు చేస్తున్న గురుకుల కోచింగ్ సెంటర్ బ్రోచర్‌ను బుధవా రం ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాల ప్రవేశ పరీక్షకు పేద విద్యార్థులకు ఉచితంగా కోచింగ్ ఇవ్వడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో కోచింగ్ సెంటర్ నిర్వాహకుడు కుంతావత్ కమలాకర్, నీలం పద్మ, గందమల్ల అశోక్, ఎజాజ్, తుంగ కుమార్, చింతల సాయిబాబు, కూళ్ల నర్సింహులు, ప్రకాష్‌రెడ్డి, పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

స్వర్ణగిరిని దర్శించుకున్న శశాంక్ గోయల్


స్వర్ణగిరిలో స్వామి వారికి పూజలు చేస్తున్న శశాంక్ గోయల్

భువనగిరి : పట్టణ శివారులోని స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయాన్ని బుధవారం రాష్ట్ర ప్రభుత్వ స్పెషల్ సీఎస్ శశాంక్ గోయల్ దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అలయ అర్చకులు ఆయనకు స్వామి వారి ప్రసాదాన్ని అందజేసి శాలువాతో సన్మానించారు. అంతకు ముందు ఆలయంలో మానేపల్లి రామారావు, రాంపల్లి నర్సింగ్‌రావు రచించిన స్వర్ణగిరి నామార్చన మాలికను ఆ విష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో ఆలయ వ్యవస్థాపక చైర్మన్, ధర్మకర్తలు మానేపల్లి రామారావు, విజయలక్ష్మి, మురళీ కృష్ణ, గోపి కృష్ణ, మాజీ ఐఏఎస్ అధికారి భూసాని వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఐఎన్‌టీయూసీ మండల ప్రధాన కార్యదర్శిగా చాంద్‌పాష

చౌటుప్పల్ : ఐఎన్‌టీయూసీ మండల ప్రధాన కార్యదర్శిగా పట్టణ కేంద్రానికి చెందిన ఎండీ.చాంద్‌పాషను నియమిస్తూ బుధవారం ఐఎన్‌టీయూసీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ బోయ రామచంద్రం నియామక పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ నియోజకవర్గ అధ్యక్షుడు ఎస్‌కె.బడే సాబ్, డివిజన్ అధ్యక్షుడు లగ్గోని వెంకటేశం, బ్లాక్ అధ్యక్షుడు చామకూర రాజయ్య, మండల అధ్యక్షుడు చామట్ల శ్రీనివాస్, నాయకులు ముత్యాల గణేష్, బత్తుల యాదగిరి పాల్గొన్నారు.

గో రక్ష మహా పాదయాత్రకు ఘన స్వాగతం

చౌటుప్పల్ : గోవును జాతీయ ప్రాణిగా ప్రకటించాలని కోరతూ అఖిల భారత గో సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో కాశ్మీరు నుంచి కన్యాకుమారి వరకు బాలకృష్ణ గురుస్వామి చేపట్టిన గో రక్ష మహా పాదయాత్రకు బుధవారం పట్టణ కేంద్రానికి చేరుకుంది. పట్టణ శివారులో అయ్యప్పస్వామి మాలధారులు, భక్తులు, స్థానికులు పాదయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. అఖిల భారత గో సేవా సమితి బాల కృష్ణ గురు స్వామి మాట్లాడుతూ ప్రజలంతా గో సేవ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అయ్యప్పస్వామి దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షుడు బొబ్బిళ్ల మురళి, అధ్యక్షుడు కాంశెట్టి భాస్కర్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, కార్యదర్శి ఆలె చిరంజీవి, కౌన్సిలర్ కాంశెట్టి శైలజ, స్థానికులు, వివిధ పార్టీల నాయకులు ముత్యాల భూపాల్‌రెడ్డి, మొగుదాల రమేష్, కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, సుర్వి నర్సింహ్మా, దేవరపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఊడుగు వెంకటేశం, సాయిలు, తూర్పాటి శంకర్, కంచరకుంట్ల వెంకట్‌రెడ్డి, అంతటి రాము, బాలకృష్ణ, లింగస్వామి, విఘ్నేష్, తదితరులు పాల్గొన్నారు.


గో రక్ష మహా పాదయాత్రకు స్వాగతం పలుకుతున్న అయ్యప్ప మాలధారులు

తప్పుడు కథనాలు ప్రసారం చేసిన వారిపై చర్య తీసుకోవాలి

భువనగిరిటౌన్ : మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్ రెడ్డిపై తప్పుడు కథనాలు ప్రసారం చేసిన టీవీ చానల్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బీఆర్‌ఎస్ పట్టణ అధ్యక్షుడు ఏవీ కిరణ్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొల్పుల అమరేందర్, కిరణ్ కుమార్, శ్రీనివాస్ రెడ్డి, గోపాల్ పలువురు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : మాజీ ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డిపై తప్పుడు సమాచారంతో వార్తలు ప్రసారం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతూ బుధవారం బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో ఎస్‌ఐ భాస్కర్‌రెడ్డికి ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మాడ్గుల ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ తప్పుడు కథనాలను ప్రసారం చేసిన టీవీ యజమాన్యానికి లీగల్ నోటీసులు ఇవ్వడమే కాకుండా పరువు నష్టం దావా వేస్తామన్నారు. ఫిర్యాదు చేసిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేశ్‌యాదవ్, బీఆర్‌ఎస్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాటి సుధాకర్‌రెడ్డి, చిల్వేరు బాలనర్సింహ, నాయకులు రావుల శేఖర్‌రెడ్డి, సామ రవీందర్‌రెడ్డి, పగిళ్ల సుధాకర్‌రెడ్డి, బత్తుల శ్రీశైలం, గునిగంటి మల్లేష్, కౌన్సిలర్లు సామల మల్లారెడ్డి, దేవరాయ కుమార్, బలరాం, చింతకింది కిరణ్, శ్రీకాంత్, కర్నాటి అంజమ్మ, రాజేశ్వరీ, నోముల ఉపేందర్‌రెడ్డి, టి. వెంకటేశ్, శ్యామ్, పర్సమోని సత్తయ్య పాల్గొన్నారు.


భువనగిరిటౌన్ : పట్టణ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేస్తున్న నాయకులు

బాధిత కుటుంబాలకు ఆర్థికసాయం అందజేత


ఆత్మకూరు(ఎం) : ఆర్థికసాయం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రానికి చెందిన చేపూరి వెంకటేశ్వర్లు ఇటీవల మృతి చెందాడు. 1984–85 బ్యాచ్ పదవ తరగతి పూర్వ విద్యార్థులు బుధవారం మృతుడి కుటుంబాన్ని పరామర్శించి రూ. 52వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు ఏనుగు వెంకటనారాయణ, దంతూరి మల్లిఖార్జున్, మల్లం నర్సయ్య, యాస ఇంద్రారెడ్డి, బొబ్బల పద్మారెడ్డి, లోడి శ్రీను, కోల లక్ష్మయ్య, పంజాల స్వామి, గౌరి శ్రీనువాస్ గుప్తా పాల్గొన్నారు.

బొమ్మలరామారం(తుర్క పల్లి) : తుర్కపల్లి మండలంలోని గొల్లగూడెం గ్రామానికి చెందిన బబ్బూరి ఓంకార్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. బుధవారం ఓంకార్ స్నేహితులు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.35 వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓంకార్ మిత్ర బృందం మచ్చ కృష్ణాగౌడ్, పడమటి అరుణ, పాలకుర్ల వెంకటేష్, తుంకి వెంకటేష్ గౌడ్, గడ్డం శ్రీనివాస్, జయ అశోక్, గోవర్ధన్, సుధాకర్ పలువురు గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

బీబీనగర్:మండల కేంద్రానికి చెందిన దార రాజు ఇటీవల మృతి చెందాడు. రాజు కూతురు పేరుపై అతడి స్నేహితులు రూ. 50వేల ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసిన పత్రాలను, రూ.10వేల నగదును బుధవారం బాధిత కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో సత్యనారాయణ, రవికుమార్, నవీన్, సునిల్, లావణ్య, నళిని, భాస్కర్ పాల్గొన్నారు.

వలిగొండ : మండల కేంద్రానికి చెందిన గొలుసుల కనకయ్య ఇటీవల మృతి చెందాడు. బుధవారం ఏజేఆర్ ఫౌండేషన్ సభ్యులు మృతుడి కుటుంబాన్ని పరామర్శించారు. ఏజేఆర్ ఫౌండేషన్ అధినేత ఎలిమినేటి జంగా రెడ్డి సహకారంతో రూ. 5 వేల ఆర్థికసాయం అందజేశారు. మండలంలోని ఆరూర్ గ్రామానికి చెందిన చిలుకమర్రి సద్గుణాచారి ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబానికి ఉప్పల్ కు చెందిన పైళ్ల భీమార్జున్ రెడ్డి రూ. 8 వేల రూపాయలు, జెల్ల కిషన్ రూ. 5 వేల ఆర్థికసాయాన్ని అందజేశారు.

భూదాన్‌పోచంపల్లి : మండలంలోని పిలాయిపల్లి గ్రామానికి చెందిన పొట్ట రమేశ్ ఇటీవల మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని మాజీ ఉపసర్పంచ్ పడాల సతీష్‌చారి పరామర్శించారు. అనంతరం రూ. 5వేల ఆర్థికసాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో సాబేర్, సురేశ్ పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి

భువనగిరి : పట్టణ కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పార్టీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మాయ దశరథ, పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్‌గుప్తా, కిసాన్‌మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడమటి జగన్మోహన్‌రెడ్డి, నాయకులు చందుపట్ల వెంకటేశ్వరరావు, శ్యామ్‌సుందర్, వైజయంతి, నీలం రమేష్, సుర్వి శ్రీనివాస్, జనగాం నర్సింహ చారి,డీఎల్ఎన్‌గౌడ్, భిక్షపతి, భాస్కర్, కృష్ణచారి తదితరులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి : పట్టణ కేంద్రంలో బుధవారం దివంగత మాజీ ప్రధాని వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ అసెంబ్లీ కన్వీనర్ చిక్క కృష్ణ, నాయకులు గంజి బస్వలింగం, సీత లక్ష్మణ్, వనం వెంకటేశం, భారత బాలరాజు, లక్ష్మీనారాయణ, కటకం జ్ఞానేశ్వర్, వనం దశరథ, బడుగు శ్రీకాంత్ పాల్గొన్నారు.

చౌటుప్పల్ : పట్టణ కేంద్రంలో దివంగత మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలను బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తంగడపల్లి చౌరస్తా నుంచి ఆరెంజ్ సూపర్ మార్కెట్ వరకు ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు రమనగోని శంకర్, బీజేపీ మున్సిపల్, మండల కమిటీ అధ్యక్షులు కంచర్ల గోవర్ధన్‌రెడ్డి, చినుకని మల్లేష్, జిల్లా కార్యదర్శి ఆలె చిరంజీవి, కైరకొండ అశోక్, ముత్యాల భూపాల్‌రెడ్డి, గుజ్జుల సురేందర్‌రెడ్డి, ఊడుగు యాదయ్య, భిక్షమాచారి, ఊడుగు వెంకటేశం, కట్ట కృష్ణ, కడవేరు పాండు పాల్గొన్నారు.

మోత్కూరు : మున్సిపల్ కేంద్రంలో బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం భారత రత్న, మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని నిర్వహించారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు పోచం సోమయ్య, జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, దొంతి నర్సింహ రెడ్డి, ఏనుగు జితేందర్ రెడ్డి, నాయకులు చేకూరి మల్లేష్, సజ్జనం మనోహర్, ముత్తినేని తిరుమలేష్, జినుకల దశరథ, తీగల శ్రీధర్ గౌడ్, కన్నెబోయిన కృష్ణ, సత్యనారాయణ, వెంకన్న, సందీప్, సాయి పాల్గొన్నారు.

ఆలేరురూరల్ : మండలంలోని శారాజీపేట గ్రామంలో బుధవారం అటల్ బిహారీ వాజ్ పేయి జయంతిని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు పూజారి కుమార స్వామి, జిల్లా కార్యవర్గ సభ్యులు భోగ శ్రీనివాస్, మండల మహిళ మోర్చా అధ్యక్షురాలు శేషత్వం అర్చన, అంకం రాజు, బైరి మహేందర్ అమరేందర్, సారయ్య, కృష్ణమూర్తి, శంకర్, పరుశరాములు, శివ పాల్గొన్నారు.

ఆత్మకూరు(ఎం): మండల కేంద్రంలో బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాన మంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారుర. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు గజరాజు కాశీనాథ్, నాయకులు బండారు సత్యనారాయణ, లోడి వెంకటయ్య, యాస వెంకట్‌రెడ్డి, యాస శ్రీనువాసరెడ్డి, సూర్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రాజాపేట : మండల కేంద్రంలో భారత మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఆ పార్టీ మండల అధ్యక్షుడు దాచపల్లి రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్ గౌడ్, నాయకులు కాయితి బాల్‌రెడ్డి, సిద్దేశ్వర్, భగవాన్‌రెడ్డి, శ్రీనివాస్, కృష్ణ, శకర్, శేఖర్‌రెడ్డి, ఉపేందర్, బీరయ్య, సిద్దులు, శివ, మధు, కర్ణాకర్, శ్రీధర్, సిద్దులు తదితరులు పాల్గొన్నారు.

బొమ్మలరామారం : మండల కేంద్రంలో మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు దాసరి మల్లేష్, రంగా రామాగౌడ్, వేముల నరేష్, ఫక్కీరు రాజేందర్ రెడ్డి, మండల అధ్యక్షుడు చిమ్ముల రవీందర్ రెడ్డి, బైరగోని మహేష్ గౌడ్, ముక్కెర్ల గణేష్, బొల్లంపల్లి నర్సింహ రెడ్డి, బీమరి రాజు, మచ్చ శేఖర్ గౌడ్, గులారి నర్సింహ, గుండోజి మోహన్ రావు, సాయి కుమార్,మల్లా రెడ్డి, సత్యనారయణ పాల్గొన్నారు.

సంస్థాన్ నారాయణపురం: మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు సుర్వి రాజు, దోనూరి వీరారెడ్డి, దాసోజు వెంకటాచారి, వంగరి రఘు, బండమీద కిరణ్, సుధాకర్‌రెడ్డి, గిరిబాబు, మంజునాథ్‌రెడ్డి, నర్సింహ, ఇంద్రసేనారెడ్డి, జంగయ్య, బాలరాజు, శ్రీశైలం, అనిల్, వినోద్‌కుమార్ పాల్గొన్నారు.

వలిగొండ : మండలవ్యాప్తంగా బీజేపీ ఆధ్వర్యంలో బుధవారం మాజీ ప్రధాని, భారతరత్న అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని నిర్వహించారు. మండలంలోని టేకులసోమారం గ్రామంలో గల సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో పండ్లు పంపిణీ చేసి అన్నదానం చేసారు. అయా కార్యక్రమాల్లో కార్యక్రమంలో బీజేపీ నాయకులు పాశం భాస్కర్, పడమటి జగన్మోహన్ రెడ్డి, బొట్టు కృష్ణ, కొప్పుల యాదిరెడ్డి, రాచకొండ కృష్ణ ,దంతూరి సత్తయ్య, సిలోజు శ్రీరాములు, పుల్లయ్య, బచ్చు శ్రీనివాసు, ఉడుత భాస్కర్, నరసింహారావు పాల్గొన్నారు.

రామన్నపేట : ఆదర్శ రాజనీతిజ్ఞుడు వాజ్‌పేయి అని బీజేపీ దళితమోర్చా రాష్ట్ర ప్రధానకార్యదర్శి నకిరేకంటి మొగులయ్య అన్నారు. మండల కేంద్రంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో వాజ్‌పేయి జయంతిని నిర్వహించారు. ఈ సందరక్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు పంపిణీ చేసి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు పల్లవు దుర్గయ్య, వనం అంజయ్య, బండ మధుకర్‌రెడ్డి, బైరబోయిన రమేష్, గోపగోని ధర్మరాజు, గురుకు సైదులు పాల్గొన్నారు.

అడ్డగూడూరు : మండల కేంద్రంలో అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతిని బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు ననుబోతు సైదులు, కురాకుల వెంకటేశ్వర్లు, కొత్తోజు నవీన్‌కుమార్, మారాటి కుమారస్వామి, ఏనుగు బీరుమల్లు, సోమిరెడ్డి నర్సిరెడ్డి, గుజ్జ మత్స్యగిరి పాల్గొన్నారు.


భువనగిరి : అటల్ బిహారీ వాజ్‌పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


చౌటుప్పల్ : వాజ్‌పేయి చిత్రపటానికి పూలమాలలు వేస్తున్న బీజేపీ నాయకులు


మోత్కూరులో..


భూదాన్‌పోచంపల్లిలో..


ఆలేరురూరల్ : శారాజీపేటలో వాజ్ పేయి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు


రామన్నపేట: ప్రభుత్వ ఆస్పత్రిలో పండ్లు పంపిణీ చేస్తున్న బీజేపీ నాయకులు


వలిగొండ : సాధన మానసిక వికలాంగుల ఆశ్రమంలో అన్నదానం చేస్తున్న నాయకులు


సంస్థాన్ నారాయణపురంలో..